క్లుప్తంగా

పొంగులేటి వెంటే మా పయనం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వేంసూరు: ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఆయన వెంటే ఉంటామంటూ వేంసూరు మండలానికి చెందిన 300 మంది మాజీ ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, మండలస్థాయికి చెందిన ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మండలంలోని అడసర్లపాడులో వారు మాట్లాడుతూ.. పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ సస్పెండ్ చేయడంతో మేము స్వచ్ఛంధంగా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి పని చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరి సత్యనారాయణరెడ్డి, బండి శ్రీనివాసరెడ్డి, కనమతరెడ్డి రంగరెడ్డి, సీతారెడ్డి, బండారు శ్రీను, సత్యనారాయణ, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అనవసర విమర్శలు చేయొద్దు..

మధిర: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అనవసర ఆరోపణలు చేయొద్దని డాక్టర్ కోటా రాంబాబు సూచించారు. మధిరలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పొంగులేటికి వెన్నుపోటు పొడిచిన కమల్‌రాజ్‌కు ఆయన పేరు ఎత్తే అర్హత లేదన్నారు. పొంగులేటి జెండా, అజెండా భవిష్యత్ నిర్ణయిస్తుందని.. ఈ విషయంలో విమర్శలు చేస్తే ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు. ఈసమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ మందడపు తిరుమలారావు, నాయకులువేమిరెడ్డి లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, శీలం వెంకట్రాంరెడ్డి, యర్రగుంట రమేష్, వట్టికూటి సైదులుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

చింతకాని: మండలంలోని చింతకాని, నాగులవంచ, పందిళ్లపల్లి పదో తరగతి పరీక్షా కేంద్రాలను తహసీల్దార్ మంగీలాల్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏఎంఓ రవికుమార్, ఎస్సై పాదిల వెంకన్న సోమవారం తనిఖీ చేశారు. సైన్స్ పరీక్షకు మొత్తం 467 విద్యార్థులకు 467 మంది హాజరైనట్లు తెలిపారు. పది పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు వారు తెలిపారు.

ముదిగొండ: మండలంలోని బాణాపురం, ముత్తారం, వల్లభి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పది పరీక్షా కేంద్రాలను సోమవారం ఎంఈఓ ఇందిరాజ్యోతి తనిఖీ చేశారు. బాణాపురం, వల్లభి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లోని పరీక్షా కేంద్రాలను డీసీఈబీ కార్యదర్శి నారాయణ, ఎస్సై నరేష్‌లు తనిఖీ చేశారు. మండలంలోని 541మంది విద్యార్థులకు 539మంది పరీక్షకు హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

నిజాయితీ చాటుకున్న కండక్టర్

ఎర్రుపాలెం: ప్రయాణికుడు మరిచిపోయిన పర్సును మధిర ఆర్టీసీ డిపో కండక్టర్ కె.వేణు పర్సు పోగుట్టుకున్న వ్యక్తికి అందించి తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని పెగళ్ళపాడు గ్రామానికి చెందిన సాతేల్లి వెంకటాచారి తన పనుల నిమిత్తం విడయవాడ వెళ్లేందుకు మధిర ఆర్టీసీ బస్సును ఎర్రుపాలెంలో ఎక్కాడు. విజయవాడలో దిగాడు. పొరపాటున తన పర్సు బస్సు సీటులో పడింది. ఆ పర్సులో రూ.16 వేలు నగదు ఉన్నాయి. గమనించిన కండక్టర్ వేణు పర్సును తీసుకొనిపర్సుపోగుట్టుకున్న వ్యక్తిని పిలిపించి అక్కడ ఆర్టీసీ అధికారుల సమక్షంలో పర్సును అందించాడు. కండెక్టర్ వేణుని పలువురు అభినందించారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి



వీరస్వామి

ముదిగొండ: జిల్లాలో బీఎస్పీ బలోపేతానికి కృషి చేస్తానని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ పీసీ వీరస్వామి అన్నారు. ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన బీఎస్పీ ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్‌గా తనని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నియమించినట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తంరాజు, ఎంపీటీసీ అప్పమ్మ ప్రారంభించారు. శిబిరంలో 211 మందికి ఆప్టోమెట్రిస్ట్ రవిరాజా కంటి పరీక్షలు నిర్వహించి 87 మందికి కళ్ల అద్దాలను అందించారు. ఆపరేషన్‌ల నిమిత్తం ఆరుగురిని ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వరరావు, సాయిరెడ్డి, పద్మావతి, సరళ, స్నేహ, గ్రామ కార్యదర్శి సువర్ణరాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

అలంకార ప్రాయమేనా..?

- ప్రారంభానికి నోచుకోని వైకుంఠధామం
- చిట్టడవిని తలపిస్తున్న ప్రాంగణం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



ఆవరణలో మొలచిన పిచ్చి చెట్లు, చెత్త



చిట్టడవిని తలపిస్తున్న వైకుంఠధామం (ఇన్‌సెట్) గదిలో ఉన్న మద్యం సీసాలు



ప్రారంభం కాక పిచ్చి చెట్లతో నిండిన గద్దెలు

పెనుబల్లి: తెలంగాణ ప్రభుత్వం ఎతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన వైకుంఠధామం అలంకార ప్రాయంగా దర్శనమిస్తుంది. పెనుబల్లిలోని స్థానిక దాతలు ఇచ్చిన భూమిలో నిర్మించిన వైకుంఠధామం ప్రారంభానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెనుబల్లి గ్రామంలో స్మశాన వాటికకు స్థలం లేక.. గ్రామస్తులు అంత్యక్రియలు చెరువు శిఖం భూముల్లో నిర్వహిస్తూ ఇబ్బందులు పడేవాడు. దీంతో గ్రామస్తులంతా ఏకమై దాతల సహకారంతో 2 ఎకరాల భూమిని కొనుగోలు చేసి దానిలో మృతులకు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన వైకుంఠధామాన్ని ఈ స్థలంలో నిర్మించారు. నిర్మాణం పూర్తై దాదాపు ఏడాదిన్నర పైన అయినప్పటికీ ఇంత వరకు ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో వర్షాకాలంలో ఎవరైన మరణిస్తే వారి అంత్యక్రియలను నిర్వహించడం సమస్యగా మారింది. అన్ని సౌకర్యాలతోటి వైకుంఠధామాన్ని నిర్మించారు కానీ ప్రారంభించలేదు. ఈ స్మశాన వాటికలో దుస్తులు మార్చుకోవడానికి, సామగ్రి నిల్వ చేసుకోవడానికి రూంలను నిర్మించారు. వీటితో పాటు స్నానాలకు బాత్ రూంలు కూడా నిర్మించారు. వీటిని ప్రారంభించకపోవడంతో ఇక్కడి గదులు మందు బాబులకు అడ్డాగా మారాయి. తాగి అక్కడే మందు బాటిళ్లు పడేస్తున్నారు. రెండు ఎకరాల భారీ విస్తీర్ణం ఉండటంతో ఈ భూమిలో శివుడి విగ్రహం ఏర్పాటు చేసి, బోరు మోటారును కూడా ఏర్పాటు చేశారు. అయితే స్మశాన వాటిక లోపల రహదారి సౌకర్యం సరిగ్గా లేదు. ఆ ప్రాంగణం వర్షాకాలంలో చిట్టడవిని తలపించేలా ఉంటుంది. అంత్య క్రియలు నిర్వహించే సమయంలో కూర్చోవడానికి దాతలు ఇచ్చిన సహకారంతో ఏర్పాటు చేసిన బల్లల చుట్టూ పిచ్చి మొక్కలు మొలచి కూర్చోవడానికి వినియోగించుకునే వీలు లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే కల్పించుకుని నిర్మాణం పూర్తైన స్మశాన వాటికను ప్రారంభించి అందుబాటులోకి తీసుకు రావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అడవిలా ఉంది..



పెనుబల్లి స్మశాన వాటిక స్థలం చిట్టడవిలా ఉంది. చెత్తా, గడ్డిని తొలగించి లోపల భూమిలో రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాలి. రాత్రివేళలో విద్యుత్ లైట్లు వెలిగేలా చూడాలి. నిర్మించిన గదులను, బాత్ రూంలను శుభ్రం చేసి అందుబాటులోకి తీసుకు రావాలి. – పొమర్తి శ్రీనివాసరావు, పెనుబల్లి

వర్షాకాలంలో ఇబ్బందిగా ఉంటుంది..



వర్షం పడేటప్పుడు మృతదేహాల దహన సంస్కారాలకు ఇబ్బందిగా ఉంటుంది. ప్రభుత్వం నిర్మించిన గద్దెలను ఇసుకతో నింపి, వాటిని వెంటనే ప్రారంభిస్తే వర్షం పడకుండా మృత దేహాలకు దహన సంస్కారాలు నిర్వహించుకునే సౌకర్యం ఉంటుంది. – వేముల రామకృష్ణ, పెనుబల్లి

రంజాన్ తోఫా పంపిణీ



కల్లూరు: ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిటౌన్/ కల్లూరు/ పెనుబల్లి: సత్తుపల్లి, కల్లూరు జామె మసీద్‌లో సోమవారం ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫాను, పెనుబల్లిలోని పేద ముస్లింలకు దుస్తులను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పంపిణీ చేశారు. పెనుబల్లి మండలంలోని దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న వికలాంగ, పేద, వితంతు వర్గాలకు చెందిన 126 మందికి రంజాన్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను ఆదరిస్తుందన్నారు. మత సామరస్యానికి ప్రభుత్వం పెద్ద పీటవేస్తుందన్నారు. హిందూ, ముస్లీం, క్రైస్తవులు అన్ని మతాలను గౌరవించే గొప్ప సంస్కృతి, సంప్రదాయం మనదన్నారు. సత్తుపల్లిలో ఖమ్మంతో ధీటుగా రూ.2 కోట్లతో షాదీఖానా మంజూరైందని, వేంసూరు, కల్లూరులలో రూ.75 లక్షల చొప్పున షాదీఖానాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. వీటి శంకుస్థాపన మంత్రి హరీష్‌రావు చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఈద్గాకు స్థలం కేటాయింపు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రఫీ, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, మసీద్ సదర్ ముకరం హుస్సేన్, కొత్తూరు ఉమామహేశ్వరరావు, అమీర్‌జాని, అబ్దుల్లా, ఎస్‌కే రఫీ, మౌలాలీ, ఏపీపీ అబ్దుల్‌భాషా, అమీర్‌జాని, మాధురి మధు, మున్వర్ హుస్సేన్, అంకమరాజు, ఎంపీపీ బీరవల్లి రఘు, లక్కినేని అలేఖ్య, జెడ్పీటీసీ సభ్యులు అజయ్‌బాబు, మోహన్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామారావు, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ రఘు, జిల్లా కమిటీ సభ్యుడు చందర్‌రావు, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు కిరణ్‌కుమార్, లక్ష్మణరావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, కమ్లి, రామకృష్ణ, ప్రసాద్, అన్వర్, ముస్లిం మండల సదర్ సయ్యద్ అలీ, మసీదు కమిటీ సదర్ ఎస్‌కే ఇమామ్, మాజీ సదర్ ఎండీ హనీఫ్, ఎస్‌కే అమీరుద్దీన్, ఎస్‌కే యాకూబ్ అలీ, సయ్యద్ ఇషాక్, సయ్యద్ రవూఫ్, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ కావూరి మహాలక్ష్మి, కనగాల వెంకట్రావు, మందడపు అశోక్‌కుమార్, చెక్కిలాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందు వడ్డిస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వెంగళరావునగర్ మసీద్‌లో డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ముస్లింలకు సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఎస్‌కే నాగుల్‌మీరా, ఫయాజ్ అలీ, ఇస్మాయిల్, ఎండీ కమల్‌పాషా, మస్తాన్, సిలార్, రహీం, ముస్తాఫా, యూనిస్, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఫక్రుదీన్ ఉన్నారు.

తుంబూరులో..

మండలంలోని తుంబూరు మసీద్‌లో సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ముసింల ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖలీల్, ఇంత్తాజ్, ఖైరు, ఫిరోజ్, జెడ్పీటీసీ రామారావు, రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు నిమ్మగడ్డ కృష్ణమూర్తి, సొసైటీ అధ్యక్షులు చిలుకూర్తి కృష్ణమూర్తి, దేవరపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



లబ్ధిదారులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ రాంబాబు

చింతకాని: క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాంబాబు వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు హెటిరో సంస్థ అధినేత డాక్టర్ బండి పార్థసారథి అందజేసిన న్యూట్రిషన్ కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి నయమవుతుందన్నారు. అలాగే మండలంలో ఉన్నటువంటి బోదకాలు వ్యాధిగ్రస్తులకు కూడా ప్రభుత్వం అందజేసిన బకెట్, సబ్బులు, టవల్స్, మందులను పంపిణీ చేశారు. ప్రసవాలపై వైద్యసిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి టి.వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరేంద్ర, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణారావు, రేఛల్‌రాణి, పండరిబాయి, టీబీ సూపర్‌వైజర్ వెంకన్న, స్టాఫ్ నర్సు పద్మాబాయి, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి

చింతకాని: టీడీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు, మధిర నియోజకవర్గ సమన్వయకర్త వాసిరెడ్డి రామనాధం కార్యకర్తలకు సూచించారు. మండల పరిధిలోని బొప్పారం గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో పార్టీ సభ్యత్వాలను అధిక సంఖ్యలో చేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నున్నా తాజుద్దీన్, నాయకులు నాగరాజు, వెంకటేశ్వరరావు, హసీనాబీ, సురేష్, రవి, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రాజీవ్‌నగర్‌కు చెందిన పూజారి లావణ్యకు తన అత్తతో ఆదివారం రాత్రి గొడవ జరగగా మస్తాపానికి గురైన ఆమె అర్ధరాత్రి ఇంట్లో ఉన్న రకరకాల మందులు మింగింది. సోమవారం ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న ఆమెకు స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. కాగా, మూడు నెలల క్రితమే లావణ్య భర్త మృతి చెందాడు.

సర్పంచ్ లక్ష్మికి సన్మానం

తల్లాడ: జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికై న కుర్నవల్లి పంచాయతీ సర్పంచ్ ఐలూరి లక్ష్మిని సోమవారం సన్మానించారు. కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. మహిళా సర్పంచ్‌గా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసినందుకు గాను గ్రామ పంచాయతీకి ఉత్తమ అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతురాజు వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్, సావిత్రి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్

ముదిగొండ: మండలంలోని వనంవారికిష్టాపురంలో ఈ నెల 13న జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి కోరారు. ముదిగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ సామినేని హరిప్రసాద్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ పోట్ల వెంకటప్రసాద్, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి గడ్డం వెంకట్‌గౌడ్, జిల్లా నాయకులు మీగడ శ్రీనివాస్‌యాదవ్, పసుపులేటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు

కల్లూరు: కల్లూరు మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. ఈ టోర్నీలో ప్రథమ బహుమతి బయ్యారం టీమ్ గెలుపొందగా రూ.20 వేల నగదు మరియు షీల్డ్‌లను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రకటించారు. ద్వితీయ బహుమతి జులూరుపాడు జట్టుకు రూ. 15 వేలు నగదు మరియు షీల్డ్ మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జ్ఞాపకార్థం కుమారుడు జెడ్పీటీసీ అజయ్‌కుమార్ ప్రకటించారు. విజేతలకు ఎంపీపీ రఘు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ రఘు, జిల్లా కమిటీ సభ్యులు చందర్‌రావు, రామకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా ఫొటోగ్రాఫర్ల సంఘం కార్యదర్శి నాగేశ్వరరావు, అధ్యక్షుడు నాగరాజు, కల్లూరు మండల ఫొటోఅండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కార్యదర్శి రోజ్‌వేణు, కోశాధికారి డేవిడ్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

శెట్టిపల్లికి పరామర్శ

ఏన్కూరు: సొసైటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావును గార్లఒడ్డులో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ సోమవారం పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట లాలునాయక్, సురేష్‌నాయక్, ధర్మారావు, వరశంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలి

బోనకల్: ఈ నెల 14 నుంచి 21వరకు నిర్వహించనున్న సీపీఐ ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయాలని పార్టీ మండల కార్యదర్శి యంగల ఆనందరావు తెలిపారు. మండలంలోని రాయనపేట గ్రామంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా పోరు యాత్ర పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మతోన్మాద బీజేపీని అంతమొందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు రోషన్ కుమార్, నాయకులు పూర్ణచంద్రరావు, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో ఫ్రిజ్ ఏర్పాటు



వైరా బస్టాండ్‌లో ఫ్రిజ్‌ను ప్రారంభిస్తున్న మధిర డిపో మేనేజర్ దేవదానం

వైరా/సత్తుపల్లిటౌన్: వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ యాజమాన్యం చల్లని తాగునీటిని అందించటం గొప్ప విషయమని సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి, మధిర డిపో మేనేజర్లు యు.రాజ్యలక్ష్మి, దేవదానం అన్నారు. సోమవారం వైరా, సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన కూలింగ్ ఫ్రిజ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో ప్రయాణికులకు చల్లటి నీటిని అందించాలనే ఉద్దేశ్యంతో యాజమాన్యమే సొంతంగా కూలింగ్ ఫ్రిజ్‌లను కొనుగోలు చేసి నీటిని అందించడం శుభపరిణామం అన్నారు. వైరాలో రోజు 20 వాటర్ క్యాన్లు అందించడానికి వెంపటి హెల్పింగ్ హ్యాండ్ చైర్మన్ వెంపటి రంగారావు ముందుకు వచ్చారని తెలిపారు. అదేవిధంగా వైరా లయన్స్‌క్లబ్ వారి సహకారంతో ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా 8 ఎయిర్‌పోర్టు కుర్చీలు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎండీ సజ్జనార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ మేనేజర్ వి.విజయశ్రీ, ఆత్మ డైరెక్టర్ సాంబశివరావు, వేణు, నాగు, దొడ్డా శంకర్‌రావు, స్టేషన్ మేనేజర్ గడ్డం శ్రీనివాసరావు, జానీ, కాంతారావు, సుబ్బారావు, లయన్స్‌క్లబ్ పీడీజీ డాక్టర్ కాపా మురళీ కృష్ణ, డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, డాక్టర్ శ్రీకాంత్, చింతోజు నాగేశ్వరరావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మత గురువులు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో నేతాజీ సెంటర్‌లో సోమవారం స్థానిక స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చర్చి ఫాదర్ ఆంతోని, పురోహితులు కాశావజుల నర్సింహమూర్తి, మశీదు హఫీద్ మహ్మద్ ఓవైసీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సలీం, నాగిరెడ్డి, సాయి, సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, కరీముల్లా, కృష్ణారెడ్డి, నాగభూషణ్‌రెడ్డి, హుస్సేన్, బషీర్, పకీర్, నీలం రవికుమార్, సిద్దావలీ, వంశీ తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



ఎంపీ నామాకు వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సర్పంచ్ వీరయ్య కుటుంబాన్ని సోమవారం ఎంపీ నామా నాగేశ్వరరావు పరామర్శించారు. అనంతరం వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు వినతి అందజేయగా.. ఎంపీ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. 11న ఖానాపురంలో నిర్వహించే బీఆర్ఎస్ సమ్మేళన విజయవంతానికి నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యప్రసన్నాంభ, మచ్చా నర్సింహారావు, నాయకులు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రామారావు, బాబురావు, కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కల్లూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓ సీహెచ్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కల్లూరు డివిజన్ పరిధిలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాలలో రైతులు కళ్లాలలో ధాన్యం ఆరబోస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు దళారులకు ధాన్యం అతి తక్కువ ధరలకు అమ్ముతున్నారని వాపోయారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరిచి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి వెంకన్న, పరిమళ, పుల్లారావు, మల్యాద్రి, సరోజిని, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి రజబ్ అలీ

కొణిజర్ల: ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడిన వ్యక్తి రజబ్ అలీ అని సీపీఐ జిల్లా నాయకులు యర్రా బాబు, దొండపాటి రమేష్ తెలిపారు. కొణిజర్ల దొండపాటి భవన్‌లో సోమవారం రజబ్‌అలీ 27వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రజబ్ అలీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భరత్, సీపీఐ మండల కార్యదర్శి రమేష్, పాడి ఉత్పత్తి దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, సీపీఐ నాయకులు పీవీరావు, రమేష్, సీతారాములు పాల్గొన్నారు.

బహుజన నాయకుడు సర్దార్ సర్వాయ్ పాపన్న

పెనుబల్లి: బహుజన నాయకుడు సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ అని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ అన్నారు. పెనుబల్లి మండలంలోని గంగదేవిపాడులో సోమవారం సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రమేష్, శంకర్‌రావు, రత్తమ్మ పాల్గొన్నారు.


పల్లెపల్లెకు బీజేపీ

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో సోమవారం పల్లెపల్లెకు బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర నాయకుడు దొంతు జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ.. జనాభా నిష్పత్తిలో 52శాతం ఉన్న బీసీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంక్‌గానే వాడుకుంటున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రవి, సత్యనారాయణ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరరావు, బిక్షపతి, సురేష్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

చింతకాని: మండలంలోని నాగులవంచలో నూతనంగా నిర్మిస్తున్న కంఠమహేశ్వరస్వామి ఆలయానికి తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన కూచిపూడి శ్రీనివాసరావు, స్వప్న దంపతులు రూ.25 వేలు సోమవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, గౌడ సంఘం నాయకులు శ్రీరాములు, పుల్లయ్య, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఉపసర్పంచ్ గోపాలరావు

చింతకాని: మండలంలోని నేరడ గ్రామంలో పాతర్లపాడు, నేరడ, బోనకల్ మండలం రావినూతల గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం గ్రామ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పాతర్లపాడు గ్రామానికి చెందిన రామతులిశమ్మ, నేరడ గ్రామానికి చెందిన పెరిక విజయ్‌కుమార్, కృష్ణవేణి, రావినూతల గ్రామానికి చెందిన కల్యాణిలకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ. 1.75 లక్షల విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ దస్తగిరి, మట్టా రవి, ప్రభాకర్, కాటిరాల మహేష్, మట్టా నర్సింహారావు, కాలేష్, షేక్ సలాం, గ్రామపెద్దలు కిలారు బాబు తదితరులు పాల్గొన్నారు.